క్లుప్తంగా

నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి


సమావేశంలో మాట్లాడుతున్న గురూజీ

భానుపురి : మార్కెట్ దడవాయిలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజీ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన మార్కెట్ దడవాయి యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్లను షెడ్యూల్ జాబితాలో చేర్చాలన్నారు. దడువాయి కార్మికుల సాధారణ మరణానికి రూ.5లక్షల బీమా చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు నూకల మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శి ఎల్గూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రేగట్టి సందీప్, కోశాధికారి శ్రీనివాస్, నాయకులు కందుల రాఘవులు, శంభులింగం, ఇమామ్, నాగేందర్, లింగస్వామి, వెంకటరత్నం, రాజు, శ్రీను, మాధంశెట్టి శ్రీను పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నాగారం : బిక్కేరువాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ రఘువీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాగారం మండలం పేరబోయినగూడెం సమీపంలోని బిక్కేరువాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను గ్రామ శివారులో పట్టుకొని సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు ఏఎస్ఐ వెంకట్రాములు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

యోగాపై విద్యార్థులకు అవగాహన


మోడల్ స్కూల్‌లో మాట్లాడుతున్న యోగా మాస్టర్ ప్రొఫెసర్ వెంకటరాజయ్య

తిరుమలగిరి : అనంతారం మోడల్ పాఠశాలలో విద్యార్థులకు యోగా, వ్యక్తిత్వ వికాసంపై అంతర్జాతీయ యోగా మాస్టర్ ప్రొఫెసర్ పి. వెంకటరాజయ్య శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యోగా చేయడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలరాజు, యోగా ట్రైనర్ ముత్తయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ అందజేత

అనంతగిరి : విద్యార్థులు బాల్యంలోనే ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. శుక్రవారం రంగయ్యగూడెం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఓ దాత గుప్తదానంగా ఇచ్చిన నోట్ బుక్స్, బ్యాగులు, పెన్నులను ఎంఈఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామినేని సతీష్, ఉపాధ్యాయులు గోపతి ఉపేందర్, గ్రామపెద్దలు సయ్యద్ సీరాజ్, ఖాసీ రిజ్వీ, సయ్యద్ యాకూబ్, హుస్సేన్, సైదులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టు


అరెస్టయిన గిరిజన సంఘాల నాయకులు

చివ్వెంల : నిరుద్యోగుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ పలు నిరుద్యోగ సంఘాల పిలుపు మేరకు శుక్రవారం టీజీపీఎస్సీ ముట్టడికి వెళ్తున్న గిరిజన సంఘాల నాయకులను మండల పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగేందర్ నాయక్, ఆలిండియా బంజారా సేవా సంఘం నాయకుడు లచ్చిరాం నాయక్ ఉన్నారు.

కేజీబీవీ తనిఖీ


రికార్డులు పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

చివ్వెంల : విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసి మాట్లాడారు. రికార్డులను, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం, మెనూ వివరాలు పరిశీలించారు. పాఠశాల ప్రాంగణంలోని చెత్తాచెదారంను తొలగించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన రోడ్లు.. ప్రజల అవస్థలు

- మట్టిరోడ్లతో ఇబ్బందులు పడుతున్న పలు గ్రామాల ప్రజలు
- అడుగడుగునా గుంతలు, వానొస్తే బురదమయం
- పట్టించుకోని పాలకులు, అధికారులు


చివ్వెంల నుంచి రాజుతండాకు వెళ్లే రహదారి


చివ్వెంల - ఎర్రసూర్యాతండా రహదారి

చివ్వెంల : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. వానాకాలంలో బురదమయంగా, ఎండాకాలంలో దుమ్ముమయంగా మారుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో చాలా గ్రామాలకు ఇంకా మట్టి రోడ్లే దర్శనమిస్తున్నాయి. అధికారులు, పాలకులు మారినా కష్టాలుమారండం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివ్వెంల మండల పరిధిలోని రాజుతండా, వెంకటతండా, ఎర్రసూర్యాతండా, బులాకి తండాలతోపాటు పలు గ్రామాలకు తారు రోడ్డు సౌకర్యం లేదు. ఆయా గ్రామాల ప్రజలు రోడ్డు సౌకర్యం కోసం దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్నారు. పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు.

తీవ్ర ఇబ్బందులు..

మండలంలోని ఆయా గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు జిల్లా కేంద్రానికి, ఇతర గ్రామాలకు వెళ్లాలంటే కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఆయా గ్రామాల నుంచి ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువుల కోసం, రైతులు, రోజువారి కూలీలు వివిధ పనుల నిమిత్తం నిత్యం జిల్లా కేంద్రానికి వెళ్తుంటారు. కానీ రోడ్డు సౌకర్యం లేకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో మరిన్ని ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.

రహదారి సౌకర్యం కల్పించాలి

మండల కేంద్రం నుంచి గ్రామానికి వెళ్లాలంటే రెండు కి.మీ నడవాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో వాహనాలు రావడంలేదు. అత్యవసర సమయాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

- ధరావతు శ్రీనివాస్ నాయక్, రాజుతండా

ఇబ్బందులు పడుతున్నాం

ప్రజా ప్రతినిధులకు ఎన్నికలప్పుడే ఊరు గుర్తుకొస్తుంది. తరువాత మా ఊరు సమస్యలను మరిచిపోతున్నారు. రోడ్డు సౌకర్యం సరిగాలేకపోవడంతో వానాకాలం చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా రోడ్డు వేసి సమస్యలు లేకుండా చూడాలి.

- ధరావతు బాలు నాయక్, ఎర్ర సూర్యాతండా

రైతులకు మాటిచ్చి నిలబెట్టుకున్నాం

- మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి


మాట్లాడుతున్న రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాటను ఆరు నెలల్లోనే నిలబెట్టుకుని రుణమాఫీ చేశామని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ సంబురాల్లో భాగంగా శుక్రవారం పాతర్లపహాడ్ గ్రామంలోని రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రుణమాఫీ అమలు రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అని తెలిపారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చేయని రుణమాఫీని ఆరునెలల కాలంలోనే చేశామని అన్నారు. ఈ ఒక్క పథకమే కాకుండా గృహజ్యోతి, ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు, తదితర కార్యక్రమాలను అమలు చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, కాకి కృపాకర్ రెడ్డి, గోదల రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- సంకినేని వెంకటేశ్వరరావు


మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వరరావు

భానుపురి : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రుణమాఫీని పూర్తి చేయకుండా, లక్ష వరకు ఉన్న రైతుల్లోనే కోతలు పెట్టి సంబురాలు జరుపుకుంటున్నారని తెలిపారు. నిరుద్యోగ భృతి, గృహలక్ష్మి పథకాలను ప్రజలు మరిచిపోయేలా మభ్య పెడుతున్నారని విమర్శించారు. వర్షాకాలం మొదలైనా ఇప్పటివరకు రైతుభరోసా ఇవ్వలేదన్నారు. హాస్టళ్లలో సరైన వసతులు, ఆహారం లేకపోవడంతో విద్యార్థులు అస్వస్థతకు గురై మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఇవేవీ పట్టించుకోకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రానున్న సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండీ అబీద్, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, జిల్లా కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, పేర్వాల లక్ష్మణరావు, మల్సూర్ గౌడ్, జానయ్యగౌడ్, గోగుల రమేష్, రంగినేని లక్ష్మణరావు, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆరూరి శివ, సంతోష్ కుమార్, కందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో సుధాబ్యాంక్


మాట్లాడుతున్న సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్

- సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్

సూర్యాపేటటౌన్ : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తూ సుధా బ్యాంకు అభివృద్ధి బాటలో కొనసాగుతోందని బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రివేణి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సుధాబ్యాంక్ 25వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వాటాదారుల, ఖాతాదారుల సేవల కోసం సుధా బ్యాంక్ నిరంతరం పని చేస్తుందన్నారు. ఈ సమావేశంలో 25వ వార్షిక నివేదికతో పాటు వివిధ పద్దులను ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారు. రాబోయే నాలుగు నెలల్లో బ్యాంకు 25వ సంవత్సరం పూర్తి చేసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల, బ్యాంకు డైరెక్టర్లు భువనగిరి భాస్కర్, శంకర్‌లాల్, కక్కిరేణి చంద్రశేఖర్, ఏపూరి శ్రవణ్‌కుమార్, మీలా సందీప్, వెంపటి వెంకటరమణ, గండూరి శంకర్, ఇరిగి కోటేశ్వరి, తోట శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని ధర్నా


ధర్నా నిర్వహిస్తున్న మిషన్ భగీరథ వర్కర్లు

నూతనకల్ : పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. చిల్పకుంట్లలోని మిషన్ భగీరథ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఎదుట తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మొగుళ్ల గోపాల్ మాట్లాడారు. ఐదు నెలల నుంచి వేతనాలు చెల్లించలేదని ఏజెన్సీకి తెలియజేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్, వాటర్ గ్రిడ్ ఈఈ కరుణాకర్‌రెడ్డికి విన్నవించినా ఫలితం లేదని తెలిపారు. ఇప్పటికైనా పెండింగ్ వేతనాలు చెల్లించడంతోపాటు ఈఎస్ఐ కార్డులు, గుర్తింపుకార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చంద్రయ్య, ఉపాధ్యక్షుడు కూసు ఉప్పలయ్య, గంటా రామకృష్ణ, పగిళ్ల రాజు, లింగారెడ్డి, గుర్వయ్య, మహేష్, సైదులు, సంపత్, కుశలవరెడ్డి, ఉదయ్, రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ముందంజ


అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులకు సభ్యత్వాలు ఇస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

అర్వపల్లి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ టీఎస్ ముందంజలో ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్యోతుల చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును ప్రారంభించి మాట్లాడారు. పీఆర్‌టీయూ కృషి వల్లే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు జరిగాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దండుగుల యల్లయ్య, ఉల్లెందుల సైదులు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు డి.మహేష్, హెచ్ఎం ఎం.విజయలక్ష్మి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చిప్పలపెల్లి ధర్మయ్య, జి.చంద్రారెడ్డి, జె.పురుషోత్తం, ఆర్.సైదులు, సీహెచ్. నాగరాజు, జి.శంకర్, కె.రమేష్, ఎ.విద్యాసాగర్, మల్లేష్, శేఖర్, లింగారెడ్డి, సైదులు, యాదగిరి, సురేష్, ప్రసన్నకుమారి, విమల, అంజలి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆటో కార్మికులు

ఆత్మకూర్(ఎస్) : తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుట్ల సైదులు కోరారు. ఈ నెల 21న ఇల్లందులో జరిగే మహాసభల వాల్‌పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలో ఆటో మోటార్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మోటార్ రంగ కార్మికులు వాహనాలు నడిపితే తప్ప వారి కుటుంబాలను పోషించుకునే పరిస్థితి లేదని తెలిపారు. కానీ మోదీ ప్రభుత్వం మోటార్ కార్మికుల పట్ల కఠినంగా వ్యవహరిస్తోందని అన్నారు. మరోపక్క ఆర్టీఏ, ట్రాఫిక్, సివిల్ పోలీస్ అధికారులు అనేక కారణాలతో వేలకు వేలు పెనాల్టీలు వేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. మోదీ ప్రభుత్వం మోటార్ రంగ కార్మికులను నూతన చట్టాలతో ఇబ్బందులకు గురిచేస్తోందని, 29 కార్మిక చట్టాలను రద్దు చేసేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు భోగిని నాగయ్య, చిత్తలూరి వెంకన్న, గిలకత్తుల సుధాకర్, యాతాకుల వెంకన్న, మొరి శెట్టి రాములు, రాచమల్ల సంతోష్, చిత్తలూరి బద్రి తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై దాడులకు వ్యతిరేకంగా పోరాడాలి


సభ్యత్వాలను నమోదు చేస్తున్న సంఘం సభ్యులు

నాగారం : సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) జిల్లా నాయకురాలు బయ్యం జయమ్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో పీఓడబ్ల్యూ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. స్త్రీలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాలు అరికట్టి, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. దేశంలో మహిళలు అభద్రతా భావానికి గురవుతున్నారని తెలిపారు. స్త్రీలకు రక్షణ లేకపోగా వారి హక్కులను హరించి వేస్తున్నారని అన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం, స్త్రీల హక్కుల కోసం పోరాడుతున్న పీఓడబ్ల్యూలో పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగాల శైలజ, పద్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం


అర్వపల్లి : అడివెంలలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


నాగారంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆర్ఎంపీలు

అర్వపల్లి : రైతులకు రుణమాఫీ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ మండల పరిధిలోని అడివెంల గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు బీరవోలు విక్రంరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల సైదులు, మాజీ అధ్యక్షుడు ఎడ్ల సైదులు, బోయపల్లి రవి, కె.వెంకన్న, మత్స్య కార్మిక సంఘం చైర్మన్ పిట్టల జాని, మేడెబోయిన యాదగిరి, మచ్చ లింగయ్య, బోయపల్లి సైదులు, పేరెల్లి లింగయ్య, ఎస్.సైదులు, బి.శ్రీను, వి.మంగమ్మ, బి.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల ఆధ్వర్యంలో..

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మండల ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం జోనల్ అధ్యక్షుడు జేరిపోతుల లక్ష్మణ్, మండల అధ్యక్షుడు తీగుళ్ల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి వెంకన్న, వెంకటేశ్వర్లు, నాగేష్, లక్ష్మణ్, ఉపేందర్, మహేష్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

నడిగూడెం : పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన పథకం బిల్లులు మంజూరు చేయాలని మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల సంఘం మండల అధ్యక్షురాలు ఉమ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత విద్యా సంవత్సరం మార్చి నెల నుంచి ఇప్పటివరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటికే అప్పులు చేసి విద్యార్థులకు భోజనం పెడుతున్నామని, ప్రభుత్వం స్పందించి తక్షణమే బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.

పాఠశాలకు బీరువా బహూకరణ


బీరువా బహూకరిస్తున్న పూర్వ విద్యార్థులు

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006–07 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆ పాఠశాలకు రూ.12వేల విలువ చేసే బీరువాను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణప్రసాద్, రషియా, విద్యార్థులు గులాం, హుస్సేన్, కర్నాటి సైదులు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో సీజనల్ వ్యాధులు దూరం


నీటిగుంతలో ఆయిల్ బాల్స్ వేస్తున్న వైద్యసిబ్బంది

నాగారం : ప్రజలు అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే సీజనల్ వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని మండల వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో ఫీవర్ సర్వే, మలేరియా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరిసరాలలో నీరు నిలువ ఉండటం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. దోమల ద్వారా మలేరియా, చికెన్‌గున్యా, డెంగీ, బోదకాలు వ్యాధులు సోకుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించి వ్యాధులకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం గ్రామంలో నీటి నిలువ గుంతలను గుర్తించి ఆయిల్ బాల్స్ వేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, వైద్యసిబ్బంది విమల, అరుణకుమారి, రాంచందర్, యాదగిరి, ఏఎన్ఎంలు, ఆశలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు


అర్వపల్లిలోని కేజీబీవీలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేస్తున్న సీహెచ్ఓ చరణ్


తిరుమలగిరిలోని పాఠశాలలో మాట్లాడుతున్న వైద్యాధికారిని మల్లెల వందన

అర్వపల్లి : బాలికలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అర్వపల్లి పీహెచ్‌సీ సీహెచ్ఓ ఎల్.చరణ్ అన్నారు. స్థానిక కేజీబీవీలో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కీటకజనిత వ్యాధులు, ఆహారం, నీళ్ల ద్వారా వచ్చే వ్యాధులపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కుంభం వీరయ్య, ఏఎన్ఎం జ్యోతి, ఎస్ఓ నాగరాణి, ఆశ కార్యకర్తలు మామిడి అరుణ, మాగి స్వరూప, సీఆర్‌టీలు పాల్గొన్నారు.

తిరుమలగిరి : విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారిని మల్లెల వందన కోరారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీజన్‌లో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపాకుమారి, పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, నర్సింహారెడ్డి, విజయ్, రమాదేవి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ఆధ్వర్యంలో ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

అర్వపల్లి : అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో అంగన్‌వాడీల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రెండేళ్లు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఇందిర, ఉపాధ్యాయుడు ఉల్లెందుల సైదులు, అంగన్‌వాడీ టీచర్లు అంజమ్మ, భాగ్యమ్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

తిరుమలగిరి : గుండెపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి.ఆనంద్‌భాస్కర్, రవి, మహేష్, ఎస్.సోమయ్య, లక్ష్మణ్‌నాయక్‌లు బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లారు. దీంతో శుక్రవారం వారిని గుండెపురి పాఠశాలలో ఘనంగా సన్మానించి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడారు. ఉపాధ్యాయులు పని చేసిన చోట ఉత్తమ బోధన అందించి, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా కృషిచేయాలని అన్నారు.

తుంగతుర్తి : సమాజంలో కష్టపడేవారికి ఎక్కడికి వెళ్లినా గుర్తింపు లభిస్తుందని మండల విద్యాధికారి బోయిని లింగయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కర్విరాల జెడ్పీహెచ్ఎస్‌లో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానించి మాట్లాడారు. విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దడం ఉపాధ్యాయులు బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న సీహెచ్.శ్రీనయ్య, డి.హరీష్ నాయక్‌లను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రభాకర్, కృష్ణారెడ్డి, నాగలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


గుండెపురిలోని పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు


తుంగతుర్తి : కర్విరాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ బోయిని లింగయ్య

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్


మిర్యాలలో సంబురాలు నిర్వహిస్తున్న రైతులు

నూతనకల్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రైతులు నిర్వహించిన సంబురాల్లో పాల్గొని మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దరిపెల్లి వీరన్న, మెంచు చక్రయ్య, అనంతుల శ్రీనివాస్, మన్నె దశరథ, యామగాని రమేష్, గుంటి వెంకన్న, ఇరుగు కిరణ్, సోమనర్సయ్య, వేల్పుల రఘు, మెంచు గణేష్, కనకటి వెంకన్న, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సాగర్ కాలువ కట్టపై బందోబస్తు

మునగాల : తాగునీటి అవసరాల నిమిత్తం సాగర్ ఎడమ కాలువకు ప్రభుత్వం నీటిని విడుదల చేస్తున్నందున కలెక్టర్ ఆదేశాల మేరకు కాలువ కట్టలపై పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్ దీనదయాళ్ తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.